బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న ఎంపీ కవిత, పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీనాయక్, మాజీ ఎమ్మెలే శంకర్‌నాయక్ దంపతులు

బొడ్రాయికి ప్రత్యేక పూజలు

- కుంబాభిషేకం, హోమం
- బోనాలతో మొక్కులు..
- ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేసిన ఎంపీ కవిత

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 24: మహబూబాబాద్ పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన బొడ్రాయి (గ్రామ దేవత) ప్రథమ వార్షికోత్సవాలను రెండో రోజూ ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచే ప్రత్యేక పూజలు ప్రారంభించారు. గ్రామ దేవతకు ప్రత్యేకంగా గణేశ హోమం, రుద్ర హోమం నిర్వహించారు. దుర్గాదేవి హోమానికి ఎంపీ మాలోత్ కవిత హాజరై ప్రత్యేక పూజలు చేశారు. పట్టణవాసులు సుఖ సంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్యాలు కల్పించాలని దేవుణ్ణి వేడుకొని బోనం చెల్లించారు. కుంభాభిషేకం, పంచ బోనాలకు పాత బజార్‌లో రామచంద్రాపురం కాలనీ, హౌసింగ్‌బోర్డ్ కాలనీ వాసులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పూజారులు పూర్ణాహుతి, మహాదాశీర్వచనం, బోనాలు సర్పమించారు. మధ్యాహ్నం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ దంపతులు, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ –సీతామహాలక్ష్మి దంపతులు బోనాలు చెల్లించి, ప్రత్యేక హోమ పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, బొడ్రాయి కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేకి ప్రధాని మోదీ

కొత్తగూడ, ఫిబ్రవరి 25: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులను కాల్చి చంపుతున్నదని, రైతు వ్యతిరేకి మోదీ అని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా కొత్తగూడ, గంగారం మండలాల నాయకుడు కంగాల పాపయ్య అన్నారు. ఆదివారం కొత్తగూడ మండల కేంద్రంలో మార్చి 3, 4, 5 తేదీల్లో నిర్వహించనున్న మూడు విప్లవ సంస్థల ఐక్యత మహాసభ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రైతు గిట్టుబాటు ధర చట్టం చేస్తానని హామీ ఇచ్చిన బీజేపీ సర్కార్ దానిని అమలు చేయాలని కోరిన రైతులను కాల్చి చంపుతున్నదని ఇది దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. దేశానికి అన్నం పెడుతున్న రైతులతో శత్రుదేశాలతో యుద్ధం చేసినట్లు డ్రోన్లతో దాడులు చేయడమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు సోమ్లా, ఐఎఫ్‌టీయూ నాయకులు రవి, అప్పారావు, వెంకన్న, లక్ష్మి పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

పేద కుటుంబాలకు వరం 'కల్యాణలక్ష్మి'

- ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్
- 19 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

దంతాలపల్లి, ఫిబ్రవరి 25: కల్యాణలక్ష్మి పథకం నిరుపేద కుటుంబాలకు వరంగా నిలుస్తున్నదని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రూనాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో మొత్తం 19మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డలకు పెళ్లి కానుకగా ప్రభుత్వం కల్యాణ లక్ష్మి పథకం ద్వారా రూ.1,00116 అందిస్తున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ముందుకు వెళ్తున్నట్లు వివరించారు. ఈ నెల 27 నుంచి మారో రెండు పథకాలు అమలు చేస్తుందని, మహిళలకు రూ.500కే వంట గ్యాస్ సిలిండర్, ప్రతి ఇంటికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం గతంలో అగ్రిమెంట్, టెండర్లైన పనులు కొనసాగుతున్నాయన్నారు. మార్చి చివరి వరకు ఎస్సారెస్పీ కాల్వ ద్వారా సాగునీరు అందుతాయని, అన్ని చెరువులు, కుంటలను నీటితో నింపాలన్నారు. పెద్దముప్పారం, గున్నెపల్లి గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవిలో తాగునీటి సమస్యలతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా యాదవులకు ఉచితంగా అందించే గొర్రె పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని యాదవ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ వోలాద్రి ఉమా మల్లారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో వివేకం, ఎంపీటీసీలు నెమ్మది యాకన్న, కే రాధిక, నజీముద్దీన్ పాల్గొన్నారు.

దశలవారీగా సమస్యలు పరిష్కరిస్తాం

గ్రామాల్లోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ అన్నారు. మండలంలోని దాట్ల గ్రామంలో రూ. 15 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందే విధంగా పనిచేయాలన్నారు. స్వార్థ రాజకీయాలకు స్వస్తి చెప్పి గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ప్రభుత్వం రైతులకు రూ.రెండు లక్షల రుణ మాఫీ, నియోజకవర్గానికి మూడు వేల ఇందిరమ్మ ఇండ్లను మంజురు చేస్తుందన్నారు. అనంతరం రామానుజపురంలో మృతి చెందిన మాజీ సర్పంచ్ ధర్మారపు ఉప్పయ్య, అక్కిరెడ్డి ఉప్పల్‌రెడ్డి కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు గుగులోత్ భట్టునాయక్, ఎంపీటీసీలు కొమ్మినేని సతీశ్, యాకన్న, నాయకులు లింగారెడ్డి, గురుపాల్‌రెడ్డి, రాంరెడ్డి, రాము లు, బా లాజీ, శ్రీను, సురేశ్, ఐలయ్య పాల్గొన్నారు.

ఆలయ అధికారులకు విరాళం అందజేస్తున్న దాతలు

కురవి ఆలయ అభివృద్ధికి రూ.6లక్షల విరాళం

కురవి, ఫిబ్రవరి 25: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీవీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి మరిపెడ మండలం వీరారం గ్రామానికి చెందిన భక్తులు రూ.6లక్షల విరాళం అందజేశారు. దాతలు డాక్టర్ కట్కూరి నరేందర్‌రెడ్డి–గీత, వివేక్‌రెడ్డి–ఇందిరాదేవి దంపతులు కట్కూరి శ్రీకాంత్‌రెడ్డి–అనుపమ, శ్రీనివాస్‌రెడ్డి–సరిత ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఆదివారం వారు ఆలయ అధికారులకు రూ. 6 లక్షల చెక్కును అం దజేశారు. ఈ సందర్భంగా దాత కుటుంబసభ్యులకు సాధరంగా స్వాగతం పలికారు. పూజారులు గోత్రనామాలతో పూజలు చేశారు. భద్రకాళీ అ మ్మవారి ఆలయంలో మొక్కులు చెల్లించిన అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. మాజీ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షు డు, బీఆర్‌ఎస్ నాయకుడు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

డోర్నకల్, ఫిబ్రవరి 25: మండలంలో 2022 ఏప్రిల్ ఒకటి నుంచి 2023 మార్చి 31 వరకు ఉపాధి హామీ పథకం పనుల అ మలుపై 14వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేదిక ఈనెల 26న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ అధ్యక్షుడి అధ్యక్షతన ప్రజాపరిషత్ కార్యాలయంలో సమావేశం ఉంటుందన్నారు.

పబ్లిక్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 25: హైదరాబాద్ (బేగంపేట)పబ్లిక్ స్కూల్‌లో 2024–25 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి గల ఎస్సీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి డీ బాలరాజు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఎస్సీ కుటుంబాలు రూ.1.50వేలు, పట్టణ వాసులు రూ.2 లక్షల ఆదాయం కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు 2017 జూన్ ఒకటి నుంచి 2018 మే 31 మధ్య జన్మించి ఉండాలని, కుల, ఆదాయం, నివాసం, జనన ధ్రువీకరణ పత్రాలతో పాటు తెల్ల రేషన్‌కార్డు, ఆధార్, ఫొటోతో మార్చి 12 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయంలో అందజేయాలని ఆయన పేర్కొన్నారు.

మానుకోట ఎంపీగా అవకాశం కల్పించాలి

టీపీసీసీ ఆదివాసీ చైర్మన్ బెల్లయ్య నాయక్

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 25: 'కాంగ్రెస్ పార్టీలో 25 ఏళ్లుగా, ప్రజల మధ్యనే ఉంటున్నానని, ఈ సారి ప్రజలు నన్ను ఎంపీ కావాలని కోరుకుంటున్నారని, పార్టీ ఎంపీ టికెట్ ఇవ్వాలని' టీపీసీసీ ఆదివాసీ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మానుకోట నుంచి టికెట్ ఆశించానని, కానీ అధిష్ఠానం మాట మేరకు ఎంపీగా అవకాశం కల్పిస్తామని పార్టీ పెద్దలు చెప్పారన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మానుకోట నుంచి తనకు ఎంపీ టికెట్ ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్టీసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్‌నాయక్, బోడ రవినాయక్, జన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ప్రతాపరెడ్డి, యుగేందర్ రెడ్డి, నరేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పా

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 25: ఈనెల 28 నుంచి జరుగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను జిల్లాలో సజావుగా, ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పా అన్నారు. ఇంటర్ పరీక్షల ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పించే సౌ కర్యాలపై అధ్యాపకులు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారితో ఆదివారం ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లాలో విద్యుత్, ఆర్టీసీ, పంచాయతీ, మున్సిపల్, శానిటేషన్, విద్యాధికారులు సమన్వయంతో పరీక్షలను నిర్వహించాలని పేర్కొన్నారు. ఇంటర్ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటాయని, ని మిషం నిబంధన వల్ల గంట ముందుగానే విద్యార్థులను తీసుకువచ్చే విధంగా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, వైద్య సదుపాయాలు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందించాలన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలన్నారు. అపరిచిత వ్యక్తు లు, జిరా క్స్ సెంటర్లకు అనుమతి లేదని, కేంద్రాల వద్ద 144 సెక్ష న్, పోలీస్ బందోబస్తును పటిష్టం చేయాలని, సీసీ కెమెరాల నిఘాలో ప్రశ్నపత్రాల ఓపెన్, ప్యాకింగ్ జరిగే విధం గా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సీఐ సంజీవ్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ట్రాస్మా ప్రతినిధులు

క్రీడలు నిర్వహించడం అభినందనీయం

తొర్రూరు, ఫిబ్రవరి 25: ట్రాస్మా ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం అభినందనీయమని తొర్రూరు సీఐ సంజీవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అభ్యాస్ స్కూల్‌లో ట్రాస్మా ఆధ్వర్యంలో జిల్లా కరస్పాండెంట్‌లకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఆటల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తామన్నారు. క్రీడాకారులకు తాళ్లపల్లి రమేశ్ టీషర్ట్‌లు బహూకరించారు. కబడ్డీ, క్రికెట్, చెస్, క్యారం పోటీల్లో విజేతలకు సీఐ సంజీవ్ బహుమతులు అందించారు. సీఐ సంజీవ్‌కు జ్ఞాపిక అందజేశారు. ట్రాస్మా రాష్ట్ర కార్యదర్శి జీఎన్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ ఏకాంతం, జిల్లా సలహాదారులు అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, జిల్లా సలహాదారుడు చెంబారెడ్డి పాల్గొన్నారు.

శ్రీపాదరావు జయంతిని అధికారికంగా నిర్వహించడం గర్వకారణం

సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్

తొర్రూరు, ఫిబ్రవరి 25: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతిని మార్చి 2న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ప్రజలకు గర్వకారణమని బోప్పా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీపాదరావు రాజకీయాలకు వన్నె తెచ్చాడని, ఎంతోమందికి స్ఫూర్తి ప్రధాతగా నిలిచారని కొనియాడారు. ఇందుకు చొరవ చూపిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారు అర్కం వేణుగోపాల్, తోట నీలిమకు కృతజ్ఞతలు తెలిపారు. విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించే బ్రాహ్మణ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించాలని, దేవాలయ భూములను పరిరక్షించాలని, వాటికి హద్దులు నిర్ణయించాలని ఆయన కోరారు. ఇనాం భూములను అర్చకుల పేర పట్టాలు ఇప్పించాలన్నారు. సమావేశంలో బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు ఓలేటి లక్ష్మణాచార్యులు, ప్రతినిధులు ఏడు నూతుల సుధీర్, అలహరి శ్యాంసుందర్, వెన్నప్ప మోహన్‌శర్మ, కృష్ణ, అడ్లూరి రాంబాబు, గోవర్ధనం రాము పాల్గొన్నారు.

4 ఇసుక ట్రాక్టర్లు సీజ్

నర్సింహులపేట, ఫిబ్రవరి 25: అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు నర్సింహులపేట ఎస్సై జీ సతీశ్ ఆదివారం తెలిపా రు. మండల పరిధిలోని కొమ్ములవంచ గ్రామ శివారు ఆకేరు వాగు నుంచి ఎ లాంటి అనుమతులు లేకుండా ఇసుక ను రవాణా చేస్తున్న 4 ట్రాక్టర్లను స్వాధీ నం చేసుకొన్నామన్నారు. బాధితులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇంగ్లిష్‌పై పట్టు సాధించాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 25: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు పూర్తిగా ఇంగ్లిష్‌పై పట్టు సాధించాలని 'విల్‌టుకేస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లిష్' డైరెక్టర్ రామేశ్వర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లిష్‌పై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణలోని ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులు తెలుగులో ఎలా అనర్గళంగా మాట్లాడుతున్నారో, ఇంగ్లిష్‌లో సైతం అలా మాట్లాడేవిధంగా ఉపాధ్యాయులకు 150 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 24జిల్లాల్లో శిక్షణ పూర్తయిందని, మిగతా జిల్లాల్లో కూడా తరగతులు అందిస్తామని పేర్కొన్నారు. చంద్రశేఖర్, శ్రీరాములు, భగత్‌సింగ్ పాల్గొన్నారు.

నియామకపత్రం అందుకుంటున్న నాగమణి

బీజేపీ మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలిగా నాగమణి

గార్ల, ఫిబ్రవరి 25: మండలంలోని సీతంపేటకు చెందిన ఎంపీటీసీ గుండెబోయిన నాగమణి బీజేపీ మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలిగా ఆదివారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులకు నాగమణి కృతజ్ఞతలు తెలిపారు.

ఎఫ్‌బీవోపై చేయిచేసుకున్న అధికారిపై చర్యలు తీసుకోవాలి

కొత్తగూడ, ఫిబ్రవరి 25: మేడారం జాతర డ్యూటీలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్(ఎఫ్‌బీవో) శ్రీనివాస్‌తో అనుచితంగా ప్రవర్తిస్తూ, వారి కుటుంబ సభ్యుల ఎదుట దుర్భాషలాడిన ఎస్సీ గౌస్ ఆలంపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ జూనియర్ ఫారెస్టు ఆఫీసర్స్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ సిహెచ్ విక్రమ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మేడారం జాతరను సక్రమంగా నిర్వహించేందుకు, విజయవంతం చేసేందుకు అహర్నిషలు కృషి చేస్తున్న సిబ్బందిపై అనుచితంగా ప్రవర్తించడం వారి మనోధైర్యాన్ని దెబ్బతీయడమేనని, ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సదరు అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

రోడ్లకిరువైపులా చెత్త కుప్పలు

కొరవడిన అధికారుల పర్యవేక్షణ

చిన్నగూడూరు, ఫిబ్రవరి 25 : మండలంలోని మంగరిగూడెం గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పనులు పూర్తిగా అస్తవ్యస్తంగా మారి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. రోడ్లకిరువైపులా చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. పంచాయతీ అధికారులు ఎప్పటికప్పుడు డంపింగ్‌యార్డ్‌కు తరలించకపోవడంతో గ్రామంలో చెత్తాచెదారం పేరుకుపోతున్నది. దీంతో ఈగలు, దోమల వ్యాప్తి పెరిగింది. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి గ్రామంలో పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

గ్రామశివారులోని రోడ్డు పక్కన ఉన్న చెత్త కుప్పలు

యాకమ్మను సన్మానిస్తున్న సాహిత్య వికాస్ వేదిక సభ్యులు

డాక్టర్ యాకమ్మకు సన్మానం

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 25: పట్టణానికి చెందిన ప్రముఖ రచయిత్రి, కవయిత్రి, ఉపాధ్యాయురాలు డాక్టర్ తాళ్లపల్లి యాకమ్మను సాహిత్య వికాస్ వేదిక సభ్యులు ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం హనుమకొండలో ఉదమ సాహితీ– సాహిత్య వికాస వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కవిత పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో యాకమ్మకు తృతీయ బహుమతి లభించింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య బన్న ఐలయ్య, రంగస్వామి, లక్ష్మయ్య, శ్రీనివాసరావు బహుమతి అందజేసి సన్మానించారు. కవులు, కళాకారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

కురవి, ఫిబ్రవరి 25: నాలుగు నెలల క్రితం అమెరికాలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీరోలు మండలం కాంపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ వడ్డేపల్లి నీరజ జ్ఞాపకార్థం తల్లిదండ్రులు ఆదివారం తాము చదువుకున్న కాంపల్లి ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. తొలుత విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నీరజ తల్లిదండ్రులు, పుల్లయ్య, ఉపాధ్యాయులు వెంకన్న, వజ్రకుమారి, భిక్షం పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న దాతలు

పెద్దవంగరలో యూరియా కొరత

- అధిక ధరలతో పాటు ఇతర మందులు లింకు చేస్తున్న షాపుల యజమానులు
- పట్టించుకోని అధికారులు
- చర్యలు తీసుకోవాలని రైతుల వేడుకోలు

పెద్దవంగర, ఫిబ్రవరి 25: రైతులు ఆరుగాలం కష్టించి పండించే పంటలకు యూరియా కొరత ఏర్పడింది. ప్రస్తుత సీజన్‌లో ముఖ్యంగా వరి, మక్కజొన్న, మిరప పంటలకు యూరియా అధికంగా ఉపయోగపడుతుండడంతో మండల రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. మండల వ్యాప్తంగా 20గ్రామాలుండగా, మూడు గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ కేంద్రం (పీఏసీఎస్) సహాయంతో మూడు షాపులు, మండల కేంద్రంలో మన గ్రోమోర్‌తో పాటు మరో ఆరు షాపుల్లో ఎరువులను విక్రయిస్తున్నారు. అయినా మండల వ్యాప్తంగా రైతులకు యూరియా అందుబాటులో లేదు. కొన్ని షాపుల యజమానులు యూరియాను తీసుకొచ్చిన వెంటనే రైతులు బారులు కట్టడంతో ఇదే అదునుగా భావించి 45 కిలోల బస్తా రూ.266.50 విక్రయించాల్సి ఉన్నా, రూ.320 నుంచి రూ.350కి అమ్ముతూ, ఇతర మందులను తీసుకుంటేనే ఇస్తామని లింకు పెడుతున్నారు. రైతులపై మరో భారం మోపుతుండడంతో చేసేది ఏమిలేక అన్నదాతలు కొనుగోలు చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో షాపుల యజమానులు యూరియాను అధిక ధరలకు అమ్ముతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదేమని ప్రశ్నించిన రైతులకు 'యూరియా ఇవ్వమని, ఎవరికి చెప్పుకుంటారో.. చెప్పుకోండి' అని షాపు యజమానులు పేర్కొంటున్నారు. దీంతో కొందరు రైతులు తొర్రూరు, తిరుమలగిరి, ఇతర ప్రాంతాలకు వెళ్లి యూరియాను కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని, అధిక ధరలకు విక్రయించకుండా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై మండల వ్యవసాయ అధికారిని వివరణ కోరగా.. 'యూరియాను అధిక ధరలకు విక్రయిస్తున్నారని, లింకు పెడుతున్నారని మా దృష్టికి రాలేదని, వస్తే షాపు నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని' తెలిపారు.

యూరియాను కొనుగోలు చేసి తీసుకెళ్తున్న రైతు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

పాలకుర్తి, ఫిబ్రవరి 25: మండలంలోని దర్దేపల్లికి చెందిన కల్లుగీత కార్మికుడు గిరగాని యాకయ్య ఇటీవల తాటిచెట్టుపై నుంచి మృతి చెందిన నేపథ్యంలో మృతుడి కుటుంబానికి టాడీ కార్పొరేషన్ నుంచి రూ.25 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు మృతుడి సతీమణి గిరగాని వరలక్ష్మికి గౌడ జనహక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు ఆదివారం చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, గౌడ జనహక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యెలికట్టే విజయ్‌కుమార్ సహకారంతో రూ.25 వేలు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరగాని సమ్మయ్య, కమ్మగాని పరమేశ్వర్, పాడిశెట్టి వెంకన్న, తాళ్లపల్లి కుమార స్వామి, సుధాకర్, గిరగాని నాగన్న పాల్గొన్నారు.

చెక్కు అందిస్తున్న వెంకటేశ్వర్లు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★Wanted PRO's for Degree and Junior College Admissions (20 years Experience) Cont: 8121554649, 9391660036.
NTW-323172

★Urgent Requirement for ICIC, HDFC, AXIS, INDUSIND Bank's Loans. Need Exp. & Fresher Female Tele-Callers, Sal+Inc. etc., Job Location: HNK, Cont: +91 8712312528.
NTW-5693

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443

★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897

PLOT FOR SALE

★2 ఎకరాల 23 గుంటల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. రామప్ప గుడికి 1.5 kms సమీపంలో, వెంకటాపూర్, ములుగు (D), వరంగల్. సంప్ర: 8686589800.
NTW-323173

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నోవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311956

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565